




# అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5 శ్రీ సత్యసాయి

బుధవారం 09 ఏప్రిల్ 2025


# కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్

- లింగమయ్య కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటాం వైయస్ జగన్
- వైఎస్ఆర్ పార్టీ అభిమానులు తో కిక్కిరిసిపోయిన పాపి రెడ్డిపల్లి
- ఎంపీపీ బై ఎలక్షన్లలో వైసీపీ నే హవా..
- రామగిరి లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న ఎస్ఐ సుధాకర్ యాదవ్
- గెలవలేమన్న భయంతోనే భౌతిక దాడులకు తెగబడుతున్న తెదేపా
- ఏదైనా ప్రశ్నిస్తే ప్రశ్నించిన వారి పైనే అక్రమ కేసులా..!
- ఎల్లకాలము టిడిపి నే ఉండదు







రామగిరి ఏప్రిల్ 8 (అనంత ప్రభ)

శ్రీ సత్య సాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సూచన మేరకు రామగిరి మండలం పాపి రెడ్డిపల్లి లో తెదేపా కక్షపూరిత రాజకీయాలకు బలి అయినా కురుబ లింగమయ్య కుటుంబాన్ని మంగళవారం రోజున మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల జరిగిన ఎంపీపీ , వైస్ ఎంపీపీ ఎంపీటీసీ, ఎన్నికల్లో రాష్ట్ర మొత్తం 51 చోట్ల పదవులను భర్తీ చేయడంలో దాదాపుగా 36 చోట్ల వైసిపి హవానే కనిపించింది. దాంతో జీర్ణించుకోలేని టిడిపి, వైసీపీపై కార్యకర్తలు నాయకులపై కక్ష పూర్తిగా రాజకీయాలకు విధ్వంసాలకు తెగబడుతూ భౌతిక దాడులకు దిగబడుతున్న ఘటనలు మనం చూస్తూనే ఉన్నాం, ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వం అటు ప్రజాస్వామ్యాన్ని రక్షించి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వనిది అలాంటిది ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ప్రజకిచ్చిన హామీలను తుంగలో తొక్కి నిత్యం ప్రతిపక్షం పై విమర్శలు చేస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించే స్థాయికి దిగజారినట్లు కనిపిస్తోందిని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక శాంతి భద్రతల పట్ల వైఫల్యం చెందినట్లు కనిపిస్తోందని ఆయన అన్నారు. ఇక పోలీసులు విషయానికొస్తే రామగిరి ఎస్పైగా సుధాకర్ యాదవ్ చట్టానికి తన చేతిలోకి తీసుకొని ప్రజలను వేధిస్తు తెదేపా సెల్యూట్ కొడుతూన్నారని, శాంతి భద్రతను విస్మరిస్తున్నారని ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించిన వైసీపీని గొంతు నొక్కే ప్రయత్నం చేస్తు వైసిపి పైన అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఎల్లకాలము తెదేపా నే ఉండదని ఈ విషయాన్ని మరి మరి గుర్తు పెట్టుకోవాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ హెచ్చరించారు. వైసిపి హయాంలో శాంతిభద్రలను పరిరక్షించామని నాడు రాష్ట్రంలో శాంతిభద్రతలతో ప్రజలంతా ప్రశాంతంగా స్వేచ్ఛ జీవనాన్ని గడిపారని వైయస్ జగన్ గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి రాగానే ప్రతిపక్షమే లక్ష్యంగా వైసిపి నాయకులపై కార్యకర్తలపై హత్య రాజకీయాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నేడు తెదేపా నిర్వాకం వల్ల జిల్లాకు ఫ్యాక్షన్ జిల్లాగా చెడ్డపేరు తెచ్చేలా కనిపిస్తోందని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ అన్నారు. ఇప్పటికైనా మారాలని ఇంకా ఎంతమంది ప్రలోభాలకు గురి చేస్తారని

టిడిపి ఎజెండా ఇదేనా అని ఇందుకేనా మీకు ప్రజలు ఓట్లేసిందని వైయస్ జగన్ ప్రశ్నించారు. దయచేసి ఇప్పటికైనా కక్షపూరిత రాజకీయాల మాని ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ సూపర్, సెవెన్, హామీలను అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని వైయస్ జగన్ అన్నారు. రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కురుబ లింగమయ్యను హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని , గత వైసిపి ప్రభుత్వంలో ప్రజలు ప్రశాంతంగా తిరిగి స్వేచ్ఛను కల్పించామని నేడు టిడిపి ప్రభుత్వం ప్రజలకు ఏ ఒక మంచి చేయాలనే ఆలోచన చేయకుండా లేదు దుర్మార్గమైన ఆలోచనలతో ఫ్యాక్షన్ రాజకీయాలకు తెర లేవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని ప్రజలంతా స్వేచ్ఛ, ప్రశాంతతను కోల్పోతున్నారని వైయస్ జగన్ అన్నారు. రామగిరి ఎంపీపీ ఎన్నికకు నోటిఫికేషన్ ఇచ్చిన రోజు నుంచి కూడా రామగిరి మండలంలో ఎమర్జన్సీ వాతావరణాన్ని పోలీసు శాఖ క్రియేట్ చేసిందిని వైసీపీ వాళ్ళు ఎవరూ ఎంపీపీ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకూడదని, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రామగిరి మండలంలోకి రాకూడదని యుద్ధ వాతావరణాన్ని సృష్టించారని ఈ పరిస్థితుల్లో తాము ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారని పోలీసులను నమ్మి ఎంపిటిసి సభ్యులందరినీ బాగేపల్లి చెక్‌పోస్ట్ వద్ద పోలీసులకు అప్పజెప్పామని ఆ తర్వాత జరిగిన పరిణామాలన్నీ ప్రజలకు తెలుసుని ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైన విధానంలో పోలీసులు అధికార పక్షం వైపు నిలిచిన విషయం అందరికీ తెలుసుని ఆయన అన్నారు.

ఎంపీటీసీలతో క్యాంపునకు వెల్లిన పాపిరెడ్డిపల్లి వైసిపి నాయకుడు జయచంద్రారెడ్డి ఇంటిపై పలుమార్లు దాడులకు ప్రయత్నించారని పోలీసులు మాత్రం నామమాత్రపు చర్యలు తీసుకోవడం వల్లనే కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయని పోలీసులు గట్టి చర్యలు తీసుకుని ఉంటే ఈరోజు ఈ పరిస్థితి దాపురించేది కాదని వైయస్ జగన్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం లేకుండా, ప్రశ్నించేవాడిని అంతమొందించాలని చూస్తున్నారని ఇక్కడ మేమే రాజులు, మా రాజ్యాంగమే నడవాలనే విధానాలై టిడిపి ప్రధాని అజెండాని ప్రజాస్వామ్యంలో ఇది ఎవరు ఒప్పుకోరని వ్యాక్యానించారు. పోలీసులను నమ్మి మీరు పెట్టిన వాహనాల్లో మా ఎంపీటీసీ సభ్యులను పంపితే ఆదే వాహనాల్లో ఉన్న మీ పోలీసు తెదేపా నాయకులతో ఫోన్‌లో మాట్లాడించి బెదిరించడం ఇది న్యాయమా? అని ప్రశ్నిస్తా ఉన్న ప్రశ్నించినందుకు ప్రజా సమస్యల పట్ల గళం విప్పుతున్న వైసిపి నాయకులపై అక్రమ కేసులు..మావైపు నిలబడినందుకు లింగమయ్యను పొట్టన పెట్టుకోవడం చాలా దుర్మార్గమైన చర్య అని వైయస్ జగన్ అన్నారు

## కురుగుంట గ్రామంలో ఘనంగా ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ముగింపు వేడుకలు

### సామాజిక సేవనుండే నాయకుల పుట్టుకొస్తారు -ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



అనంతపురం, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)

అనంతపురం రూరల్ పరిధి కురుగుంట గ్రామంలో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 మరియు ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంప్ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ గారు, ముఖ్య అతిథులుగా అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ , ఎస్కేయూ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మురళీధర్ రావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం .విష్ణు ప్రియ ,ఎస్సార్ ఎడ్యుకేషనల్ వ్యవస్థాపకులు సుంకర రమేష్ పాల్గొని ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలతో నివాళులు అర్పిస్తూ జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ గారు “మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నిర్మాణం యువత చేతిలోనే ఉందని యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని స్వామి వివేకనంద అడుగుజాడల్లో యువత నడవాలని విద్యార్థి దశ నుండే సేవా మార్గంలో ఉంటూ పరులకు సహాయం పడాలని, జాతీయ సేవా పథకం ద్వారా యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కోసం ప్రజలంతా పాటుపడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం కృషి చేయాలని తెలిపారు. నేను కూడా సమాజ సేవలో ముందు ఉంటానని అంబికా ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో కురుగుంట గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు మా సంస్థ అంబిక ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు”. అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ గారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సేవా దృక్పథంతో మెలగడం సమాజం అభివృద్ధిలో భాగం అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ జాతీయ సేవా పథకానికి మరిన్ని నిధులు కేటాయించి విద్యార్థుల్లో సేవ స్ఫూర్తిని పెంపొందించాలని. విద్యార్థి దశ నుండే ఉన్నత భావాలతో సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ ఎన్ ఎస్ ఎస్ మరియు ఎన్సిసి లలో ఉండే విద్యార్థులు బాసటగా ఉండాలని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత మరియు కెనరా బ్యాంక్ సహకారంతో సున్నా బ్యాలెన్స్ అకౌంట్ పాస్బుక్కులను గ్రామస్తులకు ఎంపీ గారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. అలాగే ఈ వారం రోజులు స్పెషల్ క్యాంపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీ గారి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు, ఐ కే సి కోఆర్డినేటర్ జితేంద్ర, లెక్చరర్స్ శ్రీదేవి, శశాంక్ మౌలి, ఆర్థిక అక్షరాస్యత కోఆర్డినేటర్ భ్రమరాంబ ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి ప్రసిల్లా, కే .మహేంద్ర, ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మరియు కురుగుంట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు తొత్తులుగా మారిన ఉరవకొండ ఎంఈఓ ఈశ్వరప్ప ని వెంటనే సస్పెండ్ చేయాలి



ఉరవకొండ ఏప్రిల్ 8 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలోని కార్పొరేట్, ప్రవేట్ పాఠశాలలో ఉరవకొండ కి వచ్చి ముందస్తు అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు, సమాచారం ఎంఈఓ తెలియజేసినా ఎంఈఓ ఈశ్వరప్ప నిమ్మకు నీరుతున్నట్లు ఆయన నిధులు నిర్వహిస్తున్నారు వెంటనే సస్పెండ్ చేయాలి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు నందు మాట్లాడుతూ 2025 -2026 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందునే విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులకు మాయమాటలు పేర్లు చెప్పి అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలను యాజమాన్యాలపై చర్య తీసుకోవాలి. ఒకవైపు ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తానని చెప్తూ, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇప్పటినుంటే విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్ చేస్తూ తరగతులను నిర్వహిస్తున్నారు ఇప్పటి విద్యాసంస్థలో చదివే విద్యార్థులు ఫీజులు వేధింపులు భరించలేక అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న కళాశాలలో ఎటువంటి మౌలిక వసతులు లేకున్నా, ఒకచోట అనుమతి తీసుకుని ఇంకొక చోట కళాశాల మరియు స్కూల్ నిర్వహిస్తూ, ఇరుకిరుకు తరగతి గదులు, అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యను బోధిస్తూ, కనీసం త్రాగడానికి నీటి సదుపాయం, ఆరోగ్యకరమైన ఆహారం విద్యార్థులకు ఇవ్వలేకపోయినా ఫీజుల పేరుతో విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రుల ప్రాణాలు బలికొంటున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థులు ప్రాణాలకు గురవుతున్న పట్టించుకోని జిల్లా విద్యాశాఖ అధికారులు, ఫుడ్ కమిషన్ విద్యాసంస్థల్లో ఎటువంటి ఫుడ్ పెడుతున్నారో పరిశీలించాలి, జిల్లా విద్యాశాఖ అధికారులు, కలెక్టర్ ఇప్పటికైనా చొరవ తీసుకొని గుర్తింపు లేని పాఠశాలను సీట్ చేయాలి, అక్రమ అడ్మిషన్ చేస్తూ లక్షలకు లక్షలు ఫీజులు వసూలు ట విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తరుణ్, మండల నాయకులు భాస్కర్, ఎర్రి స్వామి, ప్రసాద్, కుమార్, కిరణ్, తదితర విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాల్లో కాకుండా అర్హులైన లబ్ధిదారులకు సమయానికి అందలి



ధర్మవరం, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)

ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం లో ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , పీఎం విశ్వకర్మ, ముద్రా లోన్లు, బీసీ కార్పొరేషన్ లోన్లు తదితర సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఐసి జనరల్ మేనేజర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, అన్ని సామాజిక వర్గాల వ్యక్తులకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో బ్యాంకులు మరింత చురుకైన పాత్రను పోషించాల్సిన అవ-సరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాల్లో కాకుండా, అర్హులైన లబ్ధిదారులకు సమయానికి అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బ్యాంకులు వేగంగా లోన్ ప్రాసెసింగ్ చేయాలి, అవసరమైన మార్గదర్శకాలను లబ్ధిదారులకు అందించాలనీ, స్వయం ఉపాధికి తోడ్పడే పథకాలను మరింత ప్రజల వద్దకు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని సూచించారు. ముఖ్యంగా యువత, మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ఈ పథకాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. డిఐసి, బ్యాంకులు మరియు ఇతర శాఖల సమన్వయంతో పథకాల అమలులో వేగం పెరుగుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఐసి జనరల్ మేనేజర్, మరియు ధర్మవరం నియోజకవర్గం లోని అన్ని బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు

## ఉత్సాహంగా ఉల్లాసంగా రాతి దూలం లాగుడు పోటీలు



ఉరవకొండ, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)

శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా మంగళవారం ఉత్సాహంగా ఉల్లాసంగా రైతులు రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామంలో జరిగిన రాతిరి దూలం లాగుడు పోటీలు ఆద్యంతం ఉత్కంఠంగా ఉల్లాసంగా జరిగాయి. సీనియర్ టిడిపి నాయకుడు ఛత్రగుడి చిరంజీవి రాతి దూలం లాగుడు పోటీలు ప్రారంభించారు.

5521 అడుగులను రైతు ఎర్రి స్వామికి చెందిన వృషభాలు లాగాయి. దీంతో 20వేల రూపాయలు మొదటి బహుమతి సాధించగా, 4800 అడుగులను లాగిన పూజారి బండయ్య ఎద్దులు రూ 10,000 లు రెండో బహుమతి సాధించాయి. అలాగే బసన్నకు చెందిన ఎద్దులు 4200 అడుగులు లాగి తృతీయ బహుమతి రూ 5000లు పొందాయి

విజేతగా పొందిన వృషభ రాజుల యజమానులకు గ్రామ పెద్దలు నగదు బహుమతులు అందజేసి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అలాగే విజేతలుగా నిలిచిన వృషభ రాజులను గ్రామ పురవీధుల్లో మేళ తాళాలతో ఊరేగించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు సి చిరంజీవి, గాది లింగ, అఖిల్, లాల్ స్వామి, చక్రి ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## శ్రీ పెద్దమ్మ తల్లి జాతరలో పాల్గొన్న బాల రమేష్ బాబు




యాడికి, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
యాడికి మండలము కత్తిమానుపల్లి గ్రామంలో సానిక హనుమంతురెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు శ్రీ పెద్దమ్మ తల్లి పూజ జాతర కార్యక్రమానికి మంగళవారం యాడికి మండల వైసీపీ సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా యాడికి మండలం వీరన్నపల్లె గ్రామంలో సుంకర రాజు ఆహ్వానం మేరకు శ్రీ పెద్దమ్మ తల్లి పూజ జాతర కార్యక్రమములో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూటూరు భాస్కర్ రెడ్డి, వేళ్ళబోయిన వెంకటేష్, సుబ్బారెడ్డి, శేఖర్ రెడ్డి, వెంకటేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో యాడికి వాస్తవ్యులు రాచమల్లు నాగలింగేశ్వర్ రెడ్డి, భార్య లక్ష్మీదేవి వారి 38వ పెళ్లిరోజు శుభ సందర్భముగా ఆశ్రమంలో ఉన్న వారందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. కుమారుడు శ్రవణ్ కుమార్ రెడ్డి, కోడలు ప్రశాంతి, మనవడు అనిశ్ రెడ్డి, కూతురు ప్రియాంక, అల్లుడు విజయ్ కాంత్ రెడ్డి వారి బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మా పెళ్ళి రోజున కుటుంబముతో కలిసి అగాపే ఆశ్రమంలో అన్నదానం చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ పౌండర్ బత్తుల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు

## మాలల అభివృద్ధికి మంత్రి,ముఖ్య మంత్రి అభివృద్ధి నిధుల మంజూరు



ఉరవకొండ, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
మాలల అభివృద్ధికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ఆ సంఘాల నేతలు హర్షాతిరేకాలు, కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు తమన్నా మాట్లాడుతూ అభివృద్ధి చేయడం చంద్రబాబు తోనే సాధ్యమని అభివర్ణించారు.
ఉరవకొండ పట్టణం లో మాల వీధిలో ఆర్థిక మంత్రి శ్రీ పయ్యావుల కేశవ ప్రత్యేక చొరవ తీసుకొని మాల కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి 25 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది.. అందుకు కృతజ్ఞతగా జై భీమ్ యువజన సంఘం మాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి చిత్రపటానికి పాలాభిషేకం మరియు కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం నాయకులు మరియు మాల కులస్తులు పాల్గొన్నారు...

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



అనంతపురం, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు అనంతపురం పట్టణంలోని ఎంపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీనారా చంద్రబాబు నాయుడు గారు సిఎంఆర్ ఆఫ్ కింద పంపినటువంటి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగినది.
శ్రీమతి రమాదేవి రూపాయలు 54333/- శ్రీ ఉమాపతి గారు రూపాయలు 25166/- చెక్కుల ద్వారా ఎంపీ గారి ద్వారా లబ్ధిదారులకు అందజేయడం అయినది. మా కుటుంబాలకి ఆర్థిక సాయం చేసినటువంటి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి మరియు అనంతపురం ఎంపీ శ్రీ అంబికా లక్ష్మీనారాయణ గారికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ



ఆత్మకూరు, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో వెలసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మంగళవారం రోజున పాలాభిషేకం, పంచామృత అభిషేకం , అలంకరణ,ఆకుపూజ ,అర్చన, పల్లకి సేవ,మహానైవేద్యం , మహామంగళహారతి నిర్వహించడమైనది భక్తులు స్వామివారి అభిషేకం నందు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించినట్లు ఆలయ కార్యనిర్వాన అధికారి బి. బాబు తెలియజేశారు.

## శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి 16,116 రూ లు అందుచేత రాష్ట్ర అధికార ప్రతినిధి



కూడేరు, ఏప్రిల్ 8 (అనంతప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని శ్రీ జోడు లింగాల సంగమేశ్వర స్వామి సన్నిధి యందు, స్వామి వారి నూతన రథం నిర్మాణం కొరకు ముద్దలాపురం గ్రామానికి చెందిన వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, తమ్ముడు సిద్ధప్ప కలిసి శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణానికి 16,116 రూల విరాళాన్ని కార్యనిర్వాహకులకు అందజేశారు, ఈ సందర్భంగా పెద్దన్నమాట్లాడుతూ, మహా పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాలసంగమేశ్వర స్వామి నూతన రథం నిర్మాణానికి భక్తులు దాతలు పెద్ద ఎత్తున స్వామి వారికి విరాళాలు అందజేయాలని భక్తులను కోరారు, ఆలయ సన్నిధిలో కార్యనిర్వాహకులకు విరాళాన్ని అందజేశారు.వారికి ఆలయ అర్చకులు, కార్యనిర్వాహకులు విరాళాలు అందజేసిన దాతులను శాలువాలతో అభినందించారు.ఈ కార్యక్రమంలో బసన్న గౌడ్, అంకే సంగప్ప, సన్నీరప్ప, ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు పాలు ఈశ్వరయ్య, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు శ్రీరాములు, కలగళ్ల ముత్యాలు, రామచంద్రాపురం వెంకటరాముడు, సిపిఐ జిల్లా నాయకులు పెరుగు సంగప్ప, అరవకూరు మల్లరాయుడు, ఇప్పేరు వడ్డే పెద్దరాజు గ్రామ పెద్దలుతదితరులుపాల్గొన్నారు.

## రైతులతో సమావేశం నిర్వహించిన వ్యవసాయ అధికారులు





యాడికి, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని రైతు సేవా కేంద్రంలో ధర్మవరం సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య ఆధ్వర్యంలో యాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులకు విత్తన నాణ్యత, విత్తన లభ్యత, తీసుకున్న విత్తనాలు, పంట నమోదు చేసుకుంటున్నారా లేదా అన్న విషయాలపై రైతులతో చర్చించారు. అనంతరము రాయలచెరువు రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా అధ్యక్షతన గ్రామ వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ రైతులకు కొత్తగా ఇస్తున్న గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేయాలని, పీఎం కిసాన్ ఎవరైనా రైతులకు రాకపోతే సంబంధిత రైతులను మండల వ్యవసాయ కార్యాలయానికి పంపాలని, యాడికి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించినందున రైతుల ఆధార్ మరియు బ్యాంకు ఖాతాలను సిద్ధంగా ఉంచుకోవాలని, రాబోవు ఖరీఫ్ లో రైతులకు కావలసిన విత్తనాలు మరియు ఎరువులకు సంబంధించిన ఇండెంట్ లను ముందుగానే ఇవ్వాలని కోరారు. వచ్చే ఖరీఫ్ లో పంట నమోదు కార్యక్రమం జాగ్రత్తగా నిర్వహించాలని రైతులు వేసిన పంటలు, వారి సాగు విస్తీర్ణం, పంట ఫోటోలు సక్రమంగా చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు బిల్లుకు నిరసన చేపట్టిన దీక్షకు మద్దతు తెలిపిన జూటూరు బ్రదర్స్



యాడికి, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
వక్ఫ్ బోర్డు బిల్లును ఏకపక్షంగా ఆమోదించడానికి నిరసనగా తాడిపత్రి పట్టణంలోని మూడు లాంపుల కూడలి వద్ద ఉన్న సిద్ది భాష దర్గా దగ్గర ముస్లిం సోదరులు చేపట్టిన దీక్షలకు ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు హుస్సేన్ సాబ్, సిపిఐ యాడికి మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, జూటూరు బ్రదర్స్ అబ్దుల్ రజాక్, బషీర్ మహమ్మద్ హనీఫ్ ఇస్మాయిల్, అమీర్ భాష సంఘీభావంగా దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుస్సేన్ సాబ్, జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థను కాలరాసే విధంగా వక్ఫ్ బోర్డు అమౌంట్ బిల్లును ఏకపక్షంగా పార్లమెంటులో ఆమోదించడాన్ని ముస్లిం సోదరులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు వక్ఫ్ బోర్డు బిల్లును వ్యతిరేకిస్తున్నప్పటికీ దొడ్డి దారిన పార్లమెంటులో ఆమోదింప చేసుకోవడం దుర్మార్గమైన చర్య అని, ఈ చర్యను నిరసిస్తూ జిల్లా, మండలాల వ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హుస్సేన్ సాబ్, జూటూరు మహమ్మద్ రఫీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూటూరు బ్రదర్స్ రబ్బాని, సర్దార్ అర్షద్ ఫిరోజ్, సోయబ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజారోగ్య పరిరక్షణపై కూటమి ప్రభుత్వ ప్రత్యేక దృష్టి మంత్రి సత్యకుమార్ యాదవ్.



అనంతపురం, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో (జీజీహెచ్) తల్లిపాల నిధి కేంద్రం, ధన్వంతరి మీటింగ్ హాల్, ఆర్వో ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "తల్లిపాల నిధి కేంద్రానికి దాతగా ముందుకొచ్చిన తాడిపత్రి అర్జాస్ స్టీల్స్ యాజమాన్యానికి, అలాగే వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు విరాళం అందించిన సప్తగిరి క్యాంఫర్ లిమిటెడ్ సంస్థకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నా" అని పేర్కొన్నారు. మిల్క్ బ్యాంక్ అభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయించిన అంబికా లక్ష్మీ నారాయణ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తల్లిపాలు అమృతసమానమని, వీటి వల్ల శిశువుల ఆరోగ్యం మెరుగుపడే అవకాశం ఉండటంతో, తల్లిపాలు ఇవ్వలేని తల్లులకు, పాలకు దూరమైన శిశువులకు ఈ కేంద్రం ఒక వరంగా నిలుస్తుందని అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజలలో అవగాహన పెంచే కార్యక్రమాలు వైద్య సిబ్బంది ద్వారా నిర్వహించాలని సూచించారు. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సహకారంతో, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మార్గదర్శనంలో, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి సమన్వయంతో నడుస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల సౌకర్యాలను మెరుగుపర్చడంలో భాగంగా, సిబ్బంది కొరతను తీర్చేందుకు నియామకాలను ప్రాధాన్య క్రమంలో చేపట్టామన్నారు. అనంతపురం జీజీహెచ్ లో అవసరమైన సిబ్బందిని త్వరలో నియమించనున్నట్లు తెలిపారు. అలాగే, ఎంసీహెచ్ బ్లాక్ ను కూడా త్వరలో ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురానున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో, సూపరిండెంట్, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.--

## విభిన్న ప్రతిభావంతుల్లో ఉన్న ప్రతిభను వెలికితీద్దాం



పుట్టపర్తి, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
విభిన్న ప్రతిబావంతుల్లో ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకొద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. సత్యసాయిజిల్లా విద్యా శాఖ సమగ్ర శిక్ష సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కొత్త చెరువు మండల కేంద్రంలోని సత్యసాయి బాబా భజన మందిరంలో దివ్యంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం లో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కల్సి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ,మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో విభిన్న ప్రతిభావంతులకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు నడుస్తున్నాయని గుర్తు చేశారు. అలాగే విభిన్న ప్రతిభావంతులకు ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారికి రావాల్సిన పాత బకాయిలు సుమారు రూ.54 లక్షల 24 వేలు మంజూరు చేసినట్లు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు ఆయన విద్యార్థుల్లో మంచి నైపుణ్యం ఉందని అలాంటివారు వివిధ రంగాల్లో రాణిస్తారని వారికి ప్రోత్సాహం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దివ్యాంగ పిల్లలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారిలో ప్రతిభకు కొదవలేదని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు తల్లిదండ్రులకు చేయూతను అందిస్తున్న సర్వ శిక్ష అభియాన్ అధికారులకు వారి ఉపాధ్యాయ బృందానికి కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విభిన్న ప్రతిభావంతులకు చేయూతనందిస్తూ అన్ని విధాలుగా అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరం అన్నారు. మన తలరాతను మార్చేది విద్య తోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని వివిధ రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం సుమారు 227 మంది విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు ,వీల్ చైర్లు ,వినికిడి యంత్రాలు, రో లెటర్లు బ్రైయిలి కిట్స్ ఉపకరణాలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, విద్యాశాఖ అధికారి కిష్టప్ప, చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ అధికారి దేవరాజ్, ఆనంద్ అరుణ లలిత కొత్తచెరువు పట్టణ టిడిపి కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా తదితరులు పాల్గొన్నారు.

## నూతన రథ నిర్మాణానికి 25116 రూ ల విరాళాన్ని అందించిన ఊరుపసుల నరసింహులు



కూడేరు, ఏప్రిల్ 8 (అనంతప్రభ)
కూడేరు మండల కేంద్రంలో వెలసిన శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి 25116 రూ ల విరాళాన్ని కూడేరు గ్రామానికి చెందిన ఊరు పసల నరసింహులు శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో విరాళాన్ని అందజేశారు.వారికి శాలువా ను అభినందించారు.

## కురుబ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి రూ. 50 లక్షలు మంజూరు.



ఉరవకొండ ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
కురుబ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి రూ. 50 లక్షలు మంజూరు.
పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ ప్రత్యేక చొరవ తీసుకొని కురుబ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి 50 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది. అందుకు గాను కృతజ్ఞతగా కురువ సంఘం జియో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాబాల ఈశ్వరయ్య, హెూతురు ఈశ్వరయ్య, నేరమెట్ల లక్ష్మీనారాయణ, పాతపేట రమేష్, జియో అనిల్, బ్యాళ్ల ఈశ్వరయ్య, సేజాల ప్రభాకర, ప్యారాం కేశవానంద,కురుబ సంగం నాయకులు, కురుబ కులస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలకు బాబా సాహెబ్ అంబేద్కర్ ఫోటో వితరణ



ఉరవకొండ, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణ జై భీమ్ యువజన సంఘం తరఫున ఈ నెల 14న 135 వ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉరవకొండ పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అంబేద్కర్ ఫోటోలు వితరణ చేశారు. ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, ట్రాన్స్కో కార్యాలయం ఏఈ గురుమూర్తి కి, అర్బన్, రూరల్ పోలీస్ స్టేషన్ లకు, ఉరవకొండ సచివాలయం, తదితర కార్యాలయాలకు ఫోటోలు అందజేశారు. జై భీమ్ సంఘం గౌరవ అధ్యక్షులు తమన్న, అధ్యక్షులు లేపాక్షి, కార్యదర్శి రాజేష్ ,ఈసీ మెంబర్లు మోహన్, సూర్యనారాయణ, బాలు, సునీల్ ,రాము, మనీ, అజిత్, తేజ ,కార్తీక్, లక్ష్మినారాయణ, హనుమేష్ ,సుధాకర్, దీపు, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి కి పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లిన వైసిపి నాయకులు



కూడేరు , ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పాపిరెడ్డి పల్లిలో తెదేపా కక్షపూరిత రాజకీయాలకు బలైన కురుబ లింగమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనకు కూడేరు మండల కేంద్రం నుండి వైసిపి మండల జనరల్ సెక్రెటరీ తోపుదుర్తి రామాంజనేయులు ఆధ్వర్యంలో కూడేరు స్థానిక వైయస్ఆర్సీపీ కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పెద్ద ఎత్తున రామగిరి మండలంలోని పాపిరెడ్డి పల్లికి మంగళవారం రోజున బయలుదేరి వెళ్లారు.

## శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం

పుట్టపర్తి, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు శక్తి టీం నోడల్ అధికారి మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ పర్యవేక్షణలో ఈరోజు శక్తి యాప్ పై అవగాహన నిర్వహిస్తున్నారు.
మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. అత్యవసర సమయంలో ఒకే బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుంది.
ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు. కళాశాలలు , బస్టాండు రైల్వే స్టేషన్, జన సంచారం ఉన్న ప్రదేశాలలో శక్తి బృందాలు పర్యటించి
ప్రతీ యువతి, మహిళా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేయిస్తూ ముందుకు వెళుతున్నారు అత్యవసర సమయంలో ఇది మన రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని" మన భద్రత మన చేతుల్లోనే ఉంది" మహిళలకు బాలికలకు తెలియజేశారు

# ప్రతి సమస్యను బాధ్యతతో పరిష్కరిస్తాం. మంత్రి పయ్యావుల కేశవ్

## - పరిష్కారం కానీ సమస్యకు ప్రత్యామ్నాయం చూపిస్తాం

ఉరవకొండతి, ఏప్రిల్ 8 (అనంత ప్రభ)
ప్రజల సమస్యలను పరిష్కారం చేసే దిశలోనే మండల కేంద్రంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, అర్జీలన్నీ ఒక బాధ్యతతో రాష్ట్ర ఆర్థిక మంత్రిపయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మంగళవారం ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అర్జీలను స్వీకరించారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో మంత్రి మొక్కను నాటారు. అనంతరం అక్కడే రూఫ్ టాఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులకు మంత్రి భూమి పూజ చేశారు. తదనంతరం ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి వారిని మంత్రి పేరుపేరునా పలకరించారు.లి





– ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సుదీర్ఘకాలం ఉండడంతో సమావేశాల్లో ఎక్కువ కాలం గడపడం, అనేక సమస్యలపై ఫోన్లు రావడం జరిగిందని, ఇలాంటివన్నీ చూసిన తర్వాత ఒక కార్యక్రమం రూపొందించాలనుకున్నామన్నారు. 30 ఏళ్లుగా మీలో ఒకడిగా భావించి నన్ను ఈ స్థాయి తీసుకొచ్చిన ఉరవకొండ నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత తనపై ఉందన్నారు. రాష్ట్రంలో తనకున్న బాధ్యతలను ఒకవైపు నిర్వర్తిస్తూనే, నియోజకవర్గ బాధ్యతలను కూడా పూర్తిస్థాయిలో చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. రాష్ట్రానికి మంత్రినైనా జిల్లాకు, ఉరవకొండ నియోజకవర్గంకు మొదటి కూలీగానే పనిచేస్తానన్నారు. తన ఆలోచనలు, దృక్పథంలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. మీలో ఒకడిగా మీ కష్టాలను, కన్నీళ్లను, బాధలను చూసి సమస్యలను పరిష్కారం చేసే దిశలోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో అప్పులను వారసత్వంగా ఇచ్చారని, ఆస్తులు లేకుండా అప్పులు ఇచ్చిపోతే ఆ కుటుంబాన్ని నెట్టుకు రావడం ఎంత భయంకరంగా ఉంటుందో ఈరోజు రాష్ట్రంలో కూడా ఆర్థిక పరిస్థితి అంతే అస్తవ్యస్తంగా ఉందన్నారు. పూర్తి అప్పులమయం అయిపోయిందని, శుక్రవారం రోజు బ్యాంకుల నుంచి అప్పు కట్టాలని తనకు ఫోన్లు వస్తాయన్నారు. వీటన్నిటిని నడుమ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు అన్నింటినీ సమతూకం చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. మన ఆదాయం ఎంత, మన ఖర్చు ఎంత అనేది మామూలుగా చెప్పాలంటే రాష్ట్ర మొత్తం వచ్చే ఆదాయం, కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఆదాయం మొత్తం తీసుకుంటే మనం ప్రభుత్వాన్ని నడపడానికి, జీతభత్యాలకు, పాత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలు కట్టేందుకు సరిగ్గా సరిపోతుందని, ఒక్క రూపాయి మిగలడం లేదన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు ఎలా నడపాలి, మధ్యాహ్న భోజనం ఎలా నడపాలి, లాంటివన్నీ ఆపలేని పథకాలని, వీటన్నిటిని నడపాలంటే అప్పుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి ఉందన్నారు. వీటితోపాటు హంద్రీనీవా కాలువ, జిబిసి కాలువ, విడపనకల్లు నుంచి గడేకల్లుకు, వి.కొత్తకోటకు, హావలిగి రోడ్డు, తాగునీటి ఏర్పాట్లు, ప్రజల ఆశలు, ఇబ్బందులు అన్నిటినీ సమతూకం చేసుకుంటూ ముందుకెళ్లడం అంటే కత్తి మీద సాములాంటిదే అన్నారు. మీరు పెట్టిన నమ్మకం వమ్ము కానీయకుండా రోజుకు మరిన్ని గంటలు అదనంగా కష్టపడతామని, తగ్గేది లేకుండా పని చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తామని, నియోజకవర్గంలో గతంలో లాగా అభివృద్ధిని ఎలా అయితే పరుగులు పెట్టించామో అలాగే నియోజకవర్గంలో అభివృద్ధిని శ-రవేగంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ఉరవకొండలో డిగ్రీ, జూనియర్ కాలేజీలు, హాస్పిటల్ ఏర్పాటు, జిబిసి కెనాల్ కు సిమెంట్ లైనింగ్, తాగునీటి పైప్ లైన్లు తమ హయాంలోనే ఏర్పాటు చేశామని, ఇంతకుముందు మనం చేసిన పనులు ఆగిపోతే మళ్ళీ ఇప్పుడు మొదలు పెట్టాల్సిన పరిస్థితి ఉందన్నారు. జిల్లాకు అదనంగా నీళ్లు వస్తే తప్ప మన జీవితాలు మారవని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో లేనటువంటి విధంగా 3,800 కోట్ల బడ్జెట్ కేటాయింపులు హంద్రీనీవా కాలువకు కేటాయించామని గర్వంగా చెబుతున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీస్సులతోనే అది చేయగలిగామని, జిల్లాపై ఉన్న ప్రేమ, బాధ్యతతోనే చేశామన్నారు. కేవలం కేటాయింపులు మాత్రమే చేయలేదని, కేటాయింపులు చేసిన మరుసటి రోజు నుంచే పనులు ప్రారంభించామని, గత ప్రభుత్వంలో గంపమన్ను తీయలేదని, కానీ మనం సంవత్సరంలోనే ఎన్ని కష్టాలు వచ్చినా ఇంకా నిలదొక్కుకోకుండా బడ్జెట్ కేటాయింపులు పెట్టి పనులు ప్రారంభించామని, సోమవారం వెళ్లి చూస్తే 10 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. 70 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకోవడం జరిగిందని, భగవంతుడు సహకరిస్తే ఈ సీజన్లోనే పనులు పూర్తి చేసి 10, 12 మోటర్లు వేసుకునేలా చేస్తే నీళ్ల ఇబ్బందులు లేకుండా పోతుందన్నారు. రైతుల ఇబ్బందులు తీరాలంటే నీళ్లు ఇస్తే ఎవరి పని వాళ్లు చేసుకుంటారన్నారు. కాలువలను సజావుగా నిర్వర్తించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. తాను ఎక్కడున్నా ఉరవకొండలో అభివృద్ధి పనులు శరీవేగంగా జరుగుతాయని, హంద్రీనీవా కాలువ కింద డబ్బులు రానటువంటి రైతులకు 50 కోట్ల రూపాయలను విడుదల చేశామని, కాలువలు తవ్వేందుకు భూ సేకరణ కోసం మరో 30 కోట్లు ఇస్తున్నామన్నారు. వజ్రకరూరు మండలంలో కాలువల పనులకు డబ్బులు కేటాయింపులు చేసుకున్నామన్నారు. విడపనకల్లు నుంచి గడేకల్లుకు వెళ్లే రోడ్డును మంజూరు చేయించామని, తొందరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ ఒక్క పని ఆగేదానికి లేదని, నియోజకవర్గం రుణం తీర్చుకునేందుకు పనిచేస్తూనే ఉంటామన్నారు.

– ఉరవకొండలో ప్రతి కులానికి ఒక కమ్యూనిటీ హాల్ ఉండాలనే ఉద్దేశంతో గతంలో ఊహించని రీతిలో నిధులు కేటాయించామన్నారు. వాల్మీకి కమ్యూనిటీ హాల్ కి 50 లక్షలు రూ-పాయలు, కురుబ సామాజిక వర్గానికి చెందిన కమ్యూనిటీ హాల్ కి 50 లక్షలు, ఎస్సీల కమ్యూనిటీ హాల్ కి రూ. 50 లక్షలు, మైనార్టీ కమ్యూనిటీ హాల్ కి రూ. 50 లక్షలు, యాదవుల కమ్యూనిటీ హాల్ కి 30 లక్షల రూపాయలు, కృష్ణదేవరాయల బలిజ సామాజిక వర్గానికి చెందిన కమ్యూనిటీ హాల్ కి నిధులు కేటాయించామని, ప్రతి కులానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అభివృద్ధిలోను, సామాజిక అభివృద్ధిలోనూ రెండింటినీ సమతూకంగా ముందుకు తీసుకెళుతున్నామన్నారు. తనకు కష్టమైనా సరే నియోజకవర్గంలో మీ పనులు ఆగకూడదనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈరోజు పెద్ద ఎత్తున పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ఇందులో ప్రజల అర్జీలను రాసేందుకు సిబ్బందిని ఏర్పాటు చేశామని, ప్రతి అర్జీకి రసీదు ఇస్తారని, కంప్యూటర్లో ఎంట్రీ చేస్తారని, ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారన్నారు. ఇందులో మీరు ఇచ్చే అర్జీని నమోదు చేసుకుని ఆన్లైన్లో నమోదు చేస్తారని, అధికారులు మీ వద్దకు వచ్చి విచారణ చేసి అర్జీలను పరిష్కరిస్తారని, వచ్చిన అర్జీలలో ఎన్ని పరిష్కారం అయ్యాయి ఎన్ని చేయాల్సి ఉంది అనే దానిపై తాను పర్యవేక్షణ చేస్తానన్నారు. విడపనకల్లు మండలంలో ఎన్ని అర్జీలు వచ్చాయి ఎన్ని పరిష్కరించారు అనేది వారానికి ఒకటి రెండు రోజులు పరిశీలన చేస్తామని, భూమికి సంబంధించిన పలు సమస్యలలో ఇబ్బందులు వస్తాయని, వాటిలో చేయగలిగినవి ఖచ్చితంగా పరిష్కరిస్తామని, మిగిలినవి నీళ్లు, రోడ్లు, డ్రైనేజీలు, సిమెంట్ రోడ్లు, కరెంట్ లైన్స్ కావాలన్నా ఏదో ఒక దశలో వాటన్నిటికీ పరిష్కారం చూపిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతి మండలంలో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బుధవారం బెలుగుప్ప మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అనంతరం నియోజకవర్గంలోని ఇతర మండలాల్లో నిర్వహిస్తామన్నారు. అర్జీలన్నీ నమోదు చేసుకొని ఒక బాధ్యతతో పరిష్కారం అయ్యే వాటిని పరిష్కరిస్తామన్నారు. పరిష్కారం కానీ సమస్యలకు ప్రత్యామ్నాయం ఏమి అనేది ఆలోచన చేస్తామన్నారు.

– ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ ఎస్ఆర్బిఐ శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, జిల్లా పరిషత్ సిఈఓ రామచంద్రారెడ్డి, డిఎల్డిఓ విజయలక్ష్మి, సర్పంచ్ చంద్రశేఖర్, సిపిఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, ఎల్డిఎం నర్సింగరావు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డ్వామా పీడీ సలీమ్ భాష, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, సర్వే ఎడి రూప్లనాయక్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథ్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస యాదవ్, పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, డ్రగ్స్ ఏడి రమేష్ రెడ్డి, ఎంపిడిఓ షకీలాబేగం, ఇంచార్జి తహసీల్దార్ చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు






# నేరేడుపండు ప్రయోజనాలు

నేరేడు పండుని ఆంగ్లంలో ఆప్రికాట్ అంటారు. శీతల ప్రాంతాలలో ఎక్కువగా దొరుకుతుంది. ఆప్రికాట్ మరియు డ్రై ఆప్రికాట్ తినడం వలన అధిక మొత్తంలో మనం ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మన ఆహారంలో భాగంగా డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం మన ఆరోగ్యానికి అత్యంత మంచిది, అలాంటి డ్రై ఫ్రూట్స్ లో ఒకటి అయినా ఆప్రికాట్ ని ప్రతి రోజు తీసుకోవడం ఇంకా మంచిది.

ఆప్రికాట్ లో అధిక మొత్తంలో పోషక విలువలు మినరల్స్ ఉంటాయి, ఆప్రికాట్స్ లో స్థూల పోషకాలు మరియు సూక్ష్మ పోషకాలు కూడా ఉంటాయి. అందువలన ప్రతి రోజు ఆప్రికాట్ తీసుకోవడం వలన చాలా రకాల రుగ్మతలను దూరం చేసుకోవచ్చు.

## రక్తం పెరగడానికి నేరేడుపండు ఎలా ఉపయోగపడుతుంది ?

డ్రై ఆప్రికాట్ రక్తం పెరగటానికి చక్కగా పనిచేస్తాయి, ప్రతి రోజు ఆప్రికాట్ తినడం వలన హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరుగుతుంది, దీనిలో ఉండే కాపర్ ఇరాన్ గా శోషించబడుతుంది. వీటిలో ఉండే సెల్యులోస్ లాంటి పిచూ పదార్థాలు ఉండటం వలన శరీరంలోని నీటి స్థాయిని సమృద్ధిగా ఉంచడానికి సహకరిస్తాయి.
ఆప్రికాట్స్ లోని స్థూల పోషకాలు

100 గ్రాముల ఆప్రికాట్స్ లో 260 గ్రాముల శక్తి ఉంటుంది, 0. 5 గ్రాముల fat ,60 గ్రాముల కార్బోహైడ్రేట్స్, పోటీన్స్ 3.5 గ్రాములు, 7.6 గ్రాముల ఫైబర్ ఉంటుంది.

## ఆప్రికాట్స్ లోని సూక్ష్మ పోషకాలు

బీటా కెరోటిన్ 2163 మైక్రో గ్రాములు, విటమిన్ కె 3.1 మైక్రో గ్రామ్స్ , విటమిన్ ఇ 4.3 మిల్లి గ్రామ్స్, నియాసిన్ బి విటమిన్స్ 2. 5 మిల్లి గ్రాములు, పొటాషియం 1160 మిల్లి గ్రాముల ఆప్రికాట్ తో కంటి చూపు మెరుగుపడుతుంది

నేరేడు పండు లో విటమిన్ ఏ మరియు విటమిన్ సి లు అధికంగా ఉంటాయి, విటమిన్ ఏ వలన దృష్టి మందగించడం వంటి సమస్యను తగ్గించి, కంటి చూపు మెరుగుపరిచి కంటి చూపు సక్రమంగా ఉండటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి.

## డ్రై నేరేడు పండు లో ఉండే విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది

ఆప్రికాట్స్ లో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి, ఆప్రికాట్స్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ మన శరీరంలో ఉండే విషపదార్థాలను బయటకు పంపించడానికి ఉపయోగపడుతాయి.

శరీరంలోని కాన్సర్ కారకాలు అయిన ఫ్రీ రాడికల్స్ ని నియంత్రించడానికి చక్కగా సహకరిస్తాయి.

## గుండె ఆరోగ్యంగా ఉండటానికి ఆప్రికాట్ మంచిది

ఆప్రికాట్ గుండె ఆరోగ్యంగా ఉండానికి చక్కగా ఉపయోగపడుతుంది అలాగే ఆప్రికాట్ లో ఉండే పొటాషియం వలన హార్ట్ బీట్ ని రెగ్యులేట్ చేయడానికి సహకరిస్తుంది. ఎముకలు వాటి పని తీరుని మెరుగుపరుస్తుంది.

ఆప్రికాట్ లో ఉండే కాటచిన్స్ మరియు క్లోరోజెన్స్ వలన 70% ఫ్రీ రాడికల్స్ తొలిగిపోవడం తో పాటు టాక్షిన్స్ అన్ని వెళ్ళిపోవడం జరుగుతుంది. మన శరీరంలోని రసాయన ప్రక్రియలో జరిగే అక్షిడేటివ్ స్ట్రెస్ వలన మన కణజాలం లోని డిఎన్ఏ కి హాని జరిగే అవకాశం ఉంటుంది, ఆప్రికాట్ లో ఉండే విటమిన్ ఏ, ఇ మరియు కె లు మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచి మరియు డిఎన్ఏ ఆరోగ్యంగా ఉండటానికి సహకరిస్తాయి.

ఆప్రికాట్ లో ఉండే విటమిన్లు మరియు మినేరల్స్ వలన చర్మ అందంగా కాంతి వంతగా ఉండటానికి మారియు మొటిమలు దూరం చేయడంలో కూడా చక్కగా పనిచేస్తాయి.

**షుగర్ వ్యాదిని సైతం తగ్గించే అద్భుతమైన పండు నేరుడు పండు(ఆప్రికాట్)**

నేరేడు గింజలలో మధుమేహం వ్యాదిని తగ్గించడానికి ఉపయోగపడె ఔషద విలువలు ఉంటాయి. నేరేడు పండును క్రమంగా తీసుకోవడం వలన మరియు నేరేడు పండులోని గింజలను పొడి చేసి చూర్ణం లాగా తీసుకవడం వలన రక్తంలోని చెక్కర స్థాయి తగ్గిపోయి షుగర్ వ్యాది అదుపులో ఉంటుంది. షుగర్ వ్యాది ఉన్నవారిలో ఇన్సులిన్ సక్రమంగా విడుదల జరగదు ఈ నేరేడు గింజలు రోజు సక్రమంగా తీసుకోవడం వలన ఇన్సులిన్ ఉత్పత్తి సక్రమనగా జరుగుతుంది.

నేరేడు గింజల చూర్ణాన్ని ఒక మూడు గ్రాముల పాటు మూడు పూటలు తీసుకోవడం వలన ఇన్సులిన్ చక్కగా విడుదల అవడం మరియు విడుదల అయిన ఇన్సులిన్ చక్కగా ఉపయోగకరంగా ఉండటానికి సహకరిస్తుంది. మధుమేహ వ్యాధి ఉన్నవారికి ఎక్కువగా దాహం వేస్తూ ఉంటుంది. దహార్తిని తగ్గించడానికి రోజు నేరేడు పండు తీసుకోవడం లేదా నేరేడు గింజల చూర్ణం తీసుకోవడం ఉత్తమం.

## పైల్స్ ని తగ్గించడానికి నెరుడుపండు

నేరేడు పండు తినడం వలన పైల్స్ తగ్గిపోవడానికి సహకరిసా-యి నేరేడు పండుకు మాలినాలను దూరం చెసి జీర్ణ సంబందిత సమస్యలను దూరం చేసే గుణం వలన శరీరంలోని మాలినాలను దూరం చేసి ఎటువంటి వ్యర్థ పదార్థాలు లేకుండా పేగులను శుబ్రపరుస్తాయి మల బద్దకం సమస్యను దూరం చేస్తాయి.

# హీరోయిన్ హన్సికపై దారుణంగా కేసు నమోదు.. కష్టాల్లో దేశముదురు బ్యూటీ



తెలుగు సినిమా దగ్గర హీరోయిన్ గా అత్యంత పిన్న వయస్సులోనే కెరీర్ స్టార్ట్ చేసిన హీరోయిన్స్ లో ఇటీవల యంగ్ హీరోయిన్స్ శ్రీలీల అలాగే కృతి శెట్టి లాంటి బ్యూటీలు కనిపిస్తారు. కాగా ఈ ఇద్దరు హీరోయిన్స్ కూడా కేవలం తమ 17వ ఏటకే సినీ రంగ ప్రవేశం చేసి తెలుగు ఆడియెన్స్ మెయిన్ గా యువత హృదయాలు కొల్లగొట్టారు. ఇలాంటి అంశాలు మన హీరోయిన్స్ లో ఒకింత ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తాయి కానీ వీళ్ళ కంటే చిన్న వయస్సులోనే తన వయసుకి మించిన రోల్ చేసిన హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది హన్సిక మోత్వానీ అని చెప్పాలి. మన తెలుగు సినిమాకి అయితే దేశ ముదురు సినిమాతో అప్పట్లో సంచలనం రేపిన హన్సిక తన తెలుగు సినిమా చేసిన నాటికి తన వయస్సు కేవలం అంటే కేవలం పదిహేనేళ్ళు మాత్రమే.

ఇలా పదిహేనేళ్లకే కెరీర్ స్టార్ట్ చేసిన హన్సిక అక్కడ నుంచి హిందీ కంటే ఎక్కువ తెలుగు సహా తమిళ సినిమాలు చేస్తూ సౌత్ లోనే బిజీగా మారింది. ఇలా కొన్నేళ్లపాటు తన హవా చూపించింది కానీ నెమ్మదిగా ఫేడ్ అవుట్ అవ్వడం కూడా మొదలైంది. కాగా ఇలా గత 2022 ఏడాదిలో హన్సిక అన్నేళ్ల సినిమా లైఫ్ నుంచి పెళ్లి చేసుకొని షాకిచ్చింది. చాలా సింపుల్ గా పెళ్లి చేసేసుకుంది కానీ తాజాగా ఈ హీరోయిన్ పై గృహ హింస కేసుకు సంబంధించి వార్తలు వైరల్ గా మారాయి. అయితే ఈ గృహ హింస కేసులు అనేవి దాదాపు భర్తలపై భార్యలు పెడుతుంటారు అని ఎక్కువగా వింటుంటారు. కానీ ఇక్కడ హన్సిక మీద ఆమె భర్త పెట్టాడా అంటే? సమాధానం కాదు అని తెలుస్తుంది. మరి హన్సిక మీద గృహ హింస కేసు పెట్టడం ఏంటి అనేది ఆరా తీస్తే అసలు విషయం బయటకి వచ్చింది.

కాగా హన్సికకి ఓ సోదరుడు ఉన్నాడు. ప్రశాంత్ మోత్వానీకి హన్సిక కంటే ముందే 2020 లో వివాహం జరిగింది. కాగా తనకి తన భార్యకి సరైన సఖ్యత లేని నేపథ్యంలో తన భార్య అతనిపై సహా హన్సిక ఇంకా వారి అమ్మపై కూడా గృహ హింస కేసును పెట్టిందట. కాగా గత కొన్నాళ్ల నుంచి సాగుతున్న ఈ కేసు నుంచి తనని తన తల్లిని తప్పించాలని తనకి సంబంధం లేదు అన్నట్టుగా ముంబై కోర్ట్ ని ఆమె ఆశ్రయించిందట.

దీనిపై ప్రస్తుతం వాదోపవాదనలు ఇరు పక్షాల వైపు జరుగుతున్నాయట. అలాగే ప్రస్తుతం ముందస్తు బెయిల్ లో హన్సిక ఉన్నట్టుగా కూడా తెలుస్తుంది. మరి ఈ కేసు విషయంలో హన్సికకి ఎలాంటి తీర్పు దక్కుతుందో చూడాలి. మరి కాగా హన్సిక ఇపుడు తెలుగులోనే పలు సోలో సినిమాలు చేస్తుండగా వాటితో పాటుగా పలు రియాలిటీ షోస్ లో న్యాయ నిర్ణేతగా కూడా చేస్తున్నారు. హీరోయిన్ గా అయితే ప్రస్తుతం తనకి ఎలాంటి అవకాశాలు లేవు.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# సికందర్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

రాజ్‌కోట్ రాజవంశానికి చెందిన సంజయ్ రాజ్‌కోట్ అలియాస్ సికందర్ అలియాస్ రాజాసాబ్ (సల్మాన్ ఖాన్), రాణి సాయిశ్రీ (రష్మిక మందన్న) అన్యోన్య దంపతులు. తమ ప్రాంతంలోని ప్రజలను కంటికి రెప్పలా చూసుకొంటారు. మంత్రి ప్రధాన్ (సత్యరాజ్)తో వైరం కారణంగా సాయిశ్రీ మరణిస్తుంది. అయితే తన కోరిక మేరకు ముగ్గురికి ఆమె అవయవదానం చేస్తుంది. అయితే అవయవదానం పొందిన వారికి మంత్రి ప్రధాన్ నుంచి ముప్పు ఏర్పడుతుంది. అయితే ఆ ముగ్గురు జీవితాల్లో ఉన్న సమస్యలు, మంత్రి అనుచరులు దాడిని అడ్డుకొనేందుకు సికందర్ ముంబైకి వెళ్తాడు.

మంత్రి ప్రధాన్ కొడుకు అర్జున్‌తో సికందర్ గొడవ ఏమిటి? తన కొడుకుతో గొడవ పడిన సంజయ్‌తో మంత్రి ఎలా ప్రతీకారం తీర్చుకోవాలనుకొన్నాడు? సాయిశ్రీ ఎలా చనిపోయింది? అవయవదాన గ్రహీత వైదేహీ (కాజల్ అగర్వాల్)కు ఉన్న సమస్య ఏమిటి? మిగితా ఇద్దరు ఆర్గాన్ డొనేషన్ తీసుకొన్న వారికి ఏర్పడిన ప్రమాదానికి సికందర్ ఎలా అడ్డుగా నిలిచాడు. మంత్రి ప్రధాన్ కొడుకు అర్జున్ పరిస్థితి ఏమైంది? మంత్రి ప్రధాన్‌కు ఎలాంటి గుణపాఠం చెప్పాడు? అనే ప్రశ్నలకు సమాధానమే సికందర్ మూవీ సినిమా కథ.

దర్శకుడు ఏఆర్ మురగదాస్ గతంలో కూడా సామాజిక అంశాలను ఇతివృత్తంగా చేసుకొని సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో సినిమాలను అందించారు. సల్మాన్ లాంటి స్టార్ హీరోను టార్గెట్ చేసుకొని అవయవదానం గురించి ప్రేక్షకులకు అవగాహన కల్పించే విధంగా సల్మాన్ ఇమేజ్‌కు తగిన కథను రాసుకొన్నాడు. అయితే కథను బలమైన సన్నివేశాలు రాసుకొనే క్రమంలో ఆయన ట్రాక్ మిస్ అయ్యాడనే ఫీలింగ్ కలుగుతుంది. మంత్రి, ఆయన కొడుకుతో వైరం అనే పాయింట్‌ను ఈ కథలోకి జొప్పించడమే మైనస్‌గా మారింది. రాజవంశానికి చెందిన రాజాసాబ్.. తలచుకొంటే ఏదైనా చేయగలడు. కానీ ఆ క్యారెక్టర్‌కు ఉన్న స్ట్రెంగ్త్‌ను సరిగా ఉపయోగించుకోలేకపోయాడనే ముమ్మాటికి నిజం. సల్మాన్ ఖాన్ ఎనర్జీ, స్టార్‌డమ్‌ను క్యాష్ చేసుకోవడంలో మురగదాస్ పూర్తిగా విఫలమయ్యాడని చెప్పవచ్చు. ఇక సల్మాన్ ఖాన్ రాజాసాబ్‌గా తన స్టైల్, ఎనర్జీ, ఇమేజ్‌కు తగినట్టుగానే ఫ్యాన్స్‌కు పండగ వాతావరణాన్ని తెచ్చిపెట్టాడనే చెప్పాలి. కానీ సల్మాన్ పాత్ర చూస్తే కింగ్ సైజ్ క్యారెక్టర్ మాత్రం కాదు. రష్మిక యువరాణిగా గ్లామరస్‌గా కనిపించింది. కానీ రష్మిక బాక్సాఫీస్ జోష్‌కు అడ్డుకట్టపడిందనే చెప్పాలి. కాజల్ అగర్వాల్ చాలా నాసిరకమైనా పాత్రకే పరిమితమైంది. ఎలాంటి స్కోప్ లేని వైదేహీ పాత్రలో కనిపించింది. సత్యరాజ్, ప్రతీక్ బబ్బర్, శర్మాన్ జోషి పెద్దగా ప్రాధాన్యం పాత్రలే అనిపిస్తాయి.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. సల్మాన్ ఖాన్ స్టార్‌డమ్‌కు తగినట్టుగా పాటలు ఉన్నాయి. ఈ సినిమాలో యాక్షన్ డ్రామాతోపాటు డైలాగ్స్ డ్రామా కూడా ఎక్కువగానే ఉంది. కొన్ని చోట్ల డైలాగ్స్ గుండెను తాకుతాయి. తిరు సినిమాటోగ్రఫి, సంతోష్ నారాయణ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. సినిమా కథకు తగినట్టుగా సాజిద్ నాడియావాలా గ్రాండియర్‌గా నిర్మించారు. ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. కానీ కంటెంట్ వాల్యూస్ లేకపోవడం ఈ సినిమాకు మైనస్. ఇంకాస్త కంటెంట్ మీద ఫోకస్ పెట్టి ఉంటే.. బెటర్ రిజల్ట్ వచ్చి ఉండేదనిపిస్తుంది.

ఆర్గాన్ డొనేషన్, లవ్, ఎమోషన్స్ అంశాలను జోడించి సల్మాన్ ఖాన్ స్టార్ వాల్యూకు తగినట్టుగా రూపొందించిన సినిమా సికందర్. పక్కా మాస్ ఎంటర్‌టైనర్. ప్రేక్షకుడి ఈ సినిమా నుంచి క్రేజీగా తీసుకెళ్లే అనుభూతులు ఏమీ లేవనే చెప్పాలి. హిందూ రిలేటేడ్ సీన్లలో సల్మాన్ ఫెర్ఫార్మెన్స్ బాగుంది. ఎలాంటి అంచనాలు లేకుండా వెళ్తే మాస్ అంశాలు మెప్పిస్తాయి. సల్మాన్ ఫ్యాన్స్‌కు మాత్రం ఏ విధమైనా నిరాశ ఉండదు. కాకపోతే సికందర్.. బాలీవుడ్ సినిమాకు తక్కువ.. సౌత్ సినిమాకు ఎక్కువగా ఉంది అనిపిస్తుంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com